:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: **(25.10.2020)**

**01.** పల్లవి : అదివో అల్లదివో శ్రీహరి వాసము !
పదివేల శేషుల పడగల మయము !! !! అదివో !!

**02.** చరణం : అదె వేంకటాచల మఖిలోన్నతము !
అదివో బ్రహ్మాదుల కపురూపము !
అదివో నిత్య నివాస మఖిల మునులకు !
అదె చూడుడదె మొక్కుడానందమయము !! !! అదివో !!

**03.** చరణం : చెంగట నల్లదివో శేషాచలము !
నింగినున్న దేవతల నిజవాసము !
ముంగిట నల్లదివో మూలనున్న ధనము !
బంగారు శిఖరాల బహు బ్రహ్మమయము !! !! అదివో !!

**04.** చరణం : కైవల్య పదము వేంకట నగమదివో !
శ్రీ వేంకటపతికి సిరులైనది !
భావింప సకల సంపద రూపమదివో !
పావనములకెల్ల పావన మయము !! !! అదివో !!

- - -